క్లుప్తంగా

మద్దతు ధర అందించేందుకే..



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకర్, ఎంపీపీ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ సూచించారు. జిన్నారం మండలంలోని సోలక్‌పల్లిలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రవీందర్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట కార్యక్రమాలు నిర్వహించాలి



మాట్లాడుతున్న స్వామిజీ

జిన్నారం(పటాన్‌చెరు): పురాణాల ప్రాచుర్యాలను ప్రజలకు వివరించేందుకు ఆలయాల్లో విశిష్ట కార్యక్రమాలను నిర్వహించాలని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. గుమ్మడిదల గ్రామంలో ఆలయాల కమిటీ సభ్యులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఆలయాల విశిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న కాటా శ్రీనివాస్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): గమండలంలోని మాదారం గ్రామంలో శనివారం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి, మహాంకాళీ, బీరప్ప, కామరాతి దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, ఎంపీపీ రవీందర్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, జనాబాయి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ప్రకాష్‌కు నియామక పత్రం అందిస్తున్న నటరాజ్, తదితరులు

జోగిపేట(అందోల్): సమస్యల పరిష్కారానికి జిల్లాలో బహుజనులు ఏకం కావాలని సంగారెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు నటరాజ్ అన్నారు. శనివారం అందోలు అసెంబ్లీ బీఎస్పీ ఇన్‌చార్జ్‌గా ముప్పారం ప్రకాష్‌ను నియమించి, నియామకపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ముప్పారం ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియామకం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షుడి ప్రవీణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అందోలు మండల అధ్యక్షుడు మోహన్, కన్వీనర్ బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేశం, నాయకులు కిరణ్, పద్మారావు, కుమార్ గౌడ్, కరుణాకర్, కృష్ణ, రత్నయ్య, సుభాష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నేటి నుంచి భూలక్ష్మమ్మ జాతర



భూలక్ష్మమ్మ ఆలయం

నారాయణఖేడ్: మండలంలోని తుర్కపల్లిలో జాతర ఉత్సవాలకు భూలక్ష్మమ్మ ఆలయం ముస్తాబైంది. జాతరలో బండ్ల ప్రదర్శన నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల 30న ఉదయం పూజలు, అభిషేకం, సాయంత్రం 4గంటలకు బండ్ల ప్రదర్శన, 6గంటలకు నైవేద్యం సమర్పణ, రాత్రి బోనాల ఊరేగింపు, మే 1న ఉదయం పాచిబండ్ల ప్రదర్శన, 9గంటలకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 4గంటలకు కుస్తీ పోటీలు ఉంటాయి. తుర్కాపల్లిలో జాతరలో దాదాపు 200ల వరకు బండ్లు పాల్గొంటాయని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ స్రవంతి తెలిపారు.

చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



లక్డారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని పటాన్‌చెరు, ముత్తంగి, లక్డారం, భానూరు గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఇప్పటికే రైతుబంధు, రైతు బీమా పథకాలతో భరోసా కలిపిస్తూ, కనీస మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కొనుగోలు చేసిన వెంటనే రైతులకు డబ్బులు ఖాతాల్లో జమచేయాలని అధికారులు సూచించారు. ధాన్యంలో తేమ లేకుండా చూడాలని, రైతులను సూచించారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2,060 కామన్ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2,040 మద్దతు ధర అందిస్తున్నట్లు పేర్కొన్నామని, దళారులను ఆశ్రయించి నష్టపోవొద్దని అన్నారు. ఆయనతో ఎంపీపీ సుష్మాశ్రీ, జెడ్పీటీసీ సుప్రజా, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్‌లు రవీందర్ రెడ్డి, లచ్చిరాంనాయక్, బాలజీ, శంషాబాద్ రాజు, డైరెక్టర్‌లు సునీల్, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు

ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

న్యాల్‌కల్(జహీరాబాద్): కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మొద్దని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కాకిజన్‌వాడ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ శకుంతల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో అధికారంలోఉన్న బీజేపీ, అంతకు ముందు ఉన్న కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఏం చేశాయో గుర్తించాలన్నారు. సీఎం కేసీఆర్ ముస్లింలకు షాదీ ముబారక్, హిందులకు కల్యాణ లక్ష్మి పథకాలు ప్రవేశ పెట్టి సంక్షేమం కృషి చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి పథకాల లేవని అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి 120 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ కోసం రూ.50లక్షలు అందిస్తామన్నారు. అధికారులతో మాట్లాడి విద్యుత్ పోల్స్ వేయిస్తానని తెలిపారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని శకుంతలమ్మ కోరగా, స్పందించిన ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్, శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్, ఎంపీపీ అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యక్షుడు గౌసోద్దీన్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వప్న, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటాపూర్, నర్సాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి నష్టపోవొద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా అందిస్తుందని పేర్కొన్నారు. ఆయనతో జెడ్పీటీసీ లక్ష్మిబాయి, ఎంపీటీసీలు రాంసింగ్, భక్ష్యానాయక్, సర్పంచ్ పాపమ్మ, సాయిలు, ఐకేపీ ఏపీఎం టిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖేడ్ మండలం కిషన్‌నాయక్ తండాకు చెందిన శ్రీకాంత్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.86వేల ఎల్‌వోసీని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు.

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని కల్హేర్, కృష్ణాపూర్, బాచేపల్లి, కడ్పల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీలు గుర్రపు సుశీల, మహిపాల్‌రెడ్డి, జెడ్పిటీసీలు రాఘవరెడ్డి, నర్సింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎంఏ.ఘని, సర్పంచ్‌లు లచ్చవ్వ, కిష్టారెడ్డి, సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గంగారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు



ఫిర్యాదులు నమోదు చేసుకుంటున్న ఖేడ్ డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్: ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. ఖేడ్ ఆర్టీసీ డిపోలో శనివారం డయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. బోరంచ నల్ల పోచమ్మ జాతరకు భక్తుల కోసం రాయిపల్లి, రాయికోడ్, సదాశివపేట్, సంగారెడ్డి, పటాన్‌చెరు మీదుగా హైదరాబాద్‌కు బస్సులు నడపాలని బైండ్ల కృష్ణ, పాండు, షఫీ, చాంద్‌పాషా తదితరులు కోరారు. బుజిరంపల్లి నుంచి నారాయణ మాట్లాడుతూ ఉదయం 8గంటలకు హన్మంత్‌రావుపేట్ మీదుగా సంగారెడ్డికి బస్సు నడపాలని, ఖేడ్- కంకోల్- హైదరాబాద్ బస్సును పునరుద్ధరించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలు నమోదు చేసుకున్న డీఎం ఆదివారం నుంచి ఖేడ్- కంకోల్- హైదరాబాద్ బస్సును పునరుద్ధరిస్తామని తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా



యువకుడిని పరామర్శిస్తున్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా ఉంటానని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. గుమ్మడిదలకు చెందిన సురేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన కుటుంబాన్ని శనివారం మధు పరామర్శించారు. తక్షణ సాయం కింద రూ.15వేలు సాయం అందజేశారు. అదేగ్రామానికి చెందిన యువతికి వివాహానికి రూ.10వేలు అందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారాల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి



కొండాపూర్(సంగారెడ్డి): దళితబంధు లబ్ధిదారుల ఎంపిక తక్షణం చేపట్టాలని బహుజన సేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డప్పు రాజు పేర్కొన్నారు. శనివారం మల్కాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. మండలంలో దళితబంధు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు కొండాపూర్‌లో దళిత బంధును అపహాస్యం చేస్తున్నారని, వారు చెప్పిన వారికే పథకంలో ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు రమేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ సంబురాలు

కొండాపూర్(సంగారెడ్డి): ఖాజిపల్లి పారిశ్రామిక వాడలో టీఐడీసీ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విజయం సాధించడంపై ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న సీఐటీయూకు కార్మికులు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి కార్మికులు వెంకటేష్ , మహేందర్, లక్ష్మణ్, యాదయ్య, అశోక్, రాజు, సురేష్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సంబురాలు జరుపుకుంటున్న సీఐటీయూ నాయకులు

భారతీనగర్ డివిజన్‌లో ముఖాముఖి



బీడీఎల్ కాలనీలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ సింధు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతీనగర్ డివిజన్ విద్యుత్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ వెన్నవరం సింధు, జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ బాలయ్య ఆధ్వర్యంలో శనివారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీవాసులు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో త్వరలో పరిష్కారిస్తామని, కాలనీ కార్యాలయం, మహిళ భవన్ నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ సింధు తెలిపారు. అనంతరం బిడిఎల్ కాలనీలో జలమండలి జీఎం రాజశేఖర్, ఇరిగేషన్ డిఈ నళినిలతో కలిసి పర్యటించారు.

రెండో రోజు కార్యదర్శుల సమ్మె



హత్నూర: సమ్మె చేస్తున్న కార్యదర్శులు



జహీరాబాద్‌లో సమ్మె చేస్తున్న కార్యదర్శులు

హత్నూర(సంగారెడ్డి): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శనివారం రెండవ రోజుకు చేరుకుంది. మండల కేంద్రమైన హత్నూర ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిరసన శిబిరంలో కూర్చొని నిరసన తెలిపారు.

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో నిర్వహించిన సమ్మెలో కార్యదర్శులకు ఎంపీడీఓ చంద్రశేఖర్ సంఘీభావం ప్రకటించారు.

మనూరు(నారాయణఖేడ్): మనూర్‌లో చేపట్టిన సమ్మెలో కార్యదర్శులు రమేశ్, జగన్, సుభాష్, ప్రవీన్, రజినికాంత్, రఘురాం, నరేశ్, రాజు, రాజ్‌కుమార్, బన్సీలాల్, సంజీవ్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఖేడ్‌లో శ్రీనివాస్, సాయి, జనార్ధన్ రెడ్డి, శివశంకర్, సంతోష్, శ్రీశైలం, రమేష్, సాల్మ, విజయలక్ష్మి, నాగలక్ష్మి, జ్యోతి, రాణి పాల్గొన్నారు.

జోగిపేట: జోగిపేటలో నిర్వహించిన సమ్మెకు టీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రమేష్, అందోల్ మండల కార్యదర్శులు మద్దతు ప్రకటించారు. వినీత్, కృష్ణ, సాయి, నరసింహ గౌడ్, మనోజ్, మీన, శ్రీహర్ష, భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము, నాగరాజు, నర్సింలు, ప్రదీప్ పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో కార్యదర్శులు శ్రీనివాస్, విజయ్‌కుమార్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్‌లో నిర్వహించిన సమ్మెలో విక్రమ్, పవన్, బాలరాజు, నాందేవ్, రవీందర్‌రెడ్డి, సుమ పాల్గొన్నారు.

జహీరాబాద్: జహీరాబాద్‌లో బీరప్ప, శృతి, మక్బూల్, స్వరాజ్, శివకుమార్, దత్తారెడ్డి, మారుతి, వికాస్, నరేష్, రాధిక, వసంత్ పాల్గొన్నారు.

ఈతకు దిగి యువకుడి గల్లంతు

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రమాదవశాత్తు వ్యక్తి గల్లంతైన సంఘటన చౌటకూర్ మండలం శివంపేట బ్రిడ్జి కింద మంజీరాలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు మిత్రులు బంధువులను కలిసేందుకు జోగిపేట వచ్చి తిరిగి వెళ్తుండగా బ్రిడ్జి వద్ద ఆగారు. ఈత కొట్టేందుకు దిగడంతో ఎండీ అమీన్(20) నీటిలో గల్లంతయ్యాడు. మిగతా మిత్రులు సాయాష్, ఎండీ అబ్దుల్ కరీం, సాహెబ్, ఎండీ రహాన్‌తో కలిసి నీటమునిగిన అమీన్‌ను వెలికి తీసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పుల్కల్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

నిలకడగా విద్యార్థినుల ఆరోగ్యం



సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

మునిపల్లి(అందోల్)/సంగారెడ్డి మున్సిపాలిటీ/కొండాపూర్(సంగారెడ్డి): బుదేరా ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అరిఫా తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గురువారం బుదేరా మహిళ డిగ్రీ కళాశాలలో బీకాం ఫస్టియర్ విద్యార్థి బర్త్‌డే సందర్భంగా అందించిన పాయసం రాత్రి తాగడంతో అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ తెలిపారు.

బాధ్యులను సస్పెండ్ చేయాలి

ఫుడ్ పాయిజన్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించారు.

కలెక్టర్ పరామర్శ

సంగారెడ్డి మున్సిపాలిటీ: అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బుదేరా గురుకుల కళాశాల విద్యార్థినులను శనివారం సాయంత్రం కలెక్టర్ హరీశ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై తెలుసుకున్నారు. విద్యార్థినులు భయపడొద్దని, డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, మెరుగైన చికిత్స అందిస్తారని భరోసా కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మునిపల్లి తహసీల్దార్ ఉన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరీశ్

ఆకులు తింటూ వీఓఏల నిరసన



నారాయణఖేడ్: మాట్లాడుతున్న బాపు మల్‌శెట్టి

నారాయణఖేడ్: ఐకేపీ వీఓఏల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి డిమాండ్ చేశారు. ఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న వీఓఏలు శనివారం ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. ఆయనతో బాపు మల్‌శెట్టి, మల్లేష్, చిరంజీవి ఉన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): కొండాపూర్‌లో నిర్వహించిన వీఓఏల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు మద్దతు తెలిపారు. సమ్మెలో వీఓఏలు అనిత, వీరేశం, కవిత, ఉమా, లక్ష్మి, సువర్ణ, భాగ్యలక్ష్మి, కాంతమ్మ, యమున పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగంలో నిర్వహించిన సమ్మెకు జహీరాబాద్ నాయకుడు జంగం గోపి మద్దతు తెలిపి, ఆర్థిక సహాయం అందించారు.

జోగిపేట (అందోల్): జోగిపేటలో నిర్వహించిన ఐకేపీ వీఓఏల సమ్మెలో సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు మల్లన్న, ఆంజనేయులు, జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, వీఓఏలు విజయ, సునిత, స్వప్న, లక్ష్మి, సువర్ణ, సుప్రియ, చంద్రిక, అనిత, రేణుక, మానస, గోపాల్, అశోక్, లాయక్, అఫ్సర్, ఫహీం, హర్ష, బాలయ్య, పోచయ్య, సంజీవ్, వీరమని పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **బీఆర్ఎస్‌లో చేరికలు**

పటాన్‌చెరు: అమీన్‌పూర్‌లోని ఇసుకబావిలో కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **మరమ్మతు చేపట్టాలని నిరసన**



నారాయణఖేడ్: నియోజకవర్గంలో పాడైన రోడ్లకు మరమ్మతు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బురదమయంగా మారిన నారాయణఖేడ్- పంచగామ రహదారిని శనివారం పరిశీలించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు సాయిరాం, సాయేందర్ మాట్లాడుతూ మనూరు మండలం బోరంచ నల్లపోచమ్మ ఆలయానికి వెళ్లే రోడ్లు సరిగా లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాలు, తండాల రోడ్లను వెంటనే బాగుచేయాలని కోరారు.

◆ **ఆలయ నిర్మాణం పరిశీలన**

నారాయణఖేడ్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో నిర్మిస్తున్న శ్రీరామాలయాన్ని ఖేడ్‌కు చెందిన ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పీ ప్రణాళికా సంఘం సభ్యులు నగేష్ షెట్కార్, ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్, ఖేడ్ శ్రీరామ మందిరం కమిటీ సభ్యులు వివేకానంద్, పాండు శనివారం వెళ్ళి పరిశీలించారు. అక్కడి మందిరాన్ని పరిశీలించి అదే తరహాలో నిర్మించేందుకు శిల్పితో మాట్లాటినట్లు తెలిపారు.

◆ **ఉచిత వైద్య శిబిరం**

పటాన్‌చెరు టౌన్: మండలంలోని ఘణపూర్‌లో హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సాంబరాజు మాట్లాడుతూ శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

◆ **జాబ్‌మేళాకు స్పందన**

నారాయణఖేడ్: ఖేడ్ మోడల్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. 150మంది అభ్యర్థులకు గాను 59మంది వివిధ మల్టినేషనల్ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.

◆ **ప్రశాంతంగా నవోదయ పరీక్ష**

జహీరాబాద్: పట్టణంలోని ఆర్ఎల్ఆర్ పాఠశాలలో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షకు 420 మంది హాజరైనట్లు ఎంఈఓ బస్వరాజ్ తెలిపారు. 57 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

◆ **వెంకటాచల క్షేత్రంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని వెంకటాపూర్ శివారు వెంకటాచల క్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన కై రంకొండ రమేష్ సుజాత దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **కన్యకాపరమేశ్వరి జయంతి**

జహీరాబాద్: పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా బీరప్ప బోనాలు**

వట్‌పల్లి(అందోల్): మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో శనివారం బీరప్ప బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుల్లు, డోలు వాయిద్యాల నడుమ మహిళల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల నడుమ ఉత్సాహంగా కొనసాగాయి. ఆదివారం బీరప్ప, కామరతి కల్యాణం, ఒగ్గుకథ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

◆ **రోడ్డుపై నీటిని తొలగించాలి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఈదులనాగులపల్లి రేడియల్ రోడ్డును ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డుపై పెద్ద ఎత్తున వర్షం నీరు నిలిచింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈసమస్యను పరిష్కారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

◆ **రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీఓ సమావేశం**



జహీరాబాద్: ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీఓ రమేశ్‌బాబు సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదు, తొలగింపు, ఇతర అంశాలపై శనివారం చర్చించారు. సమావేశంలో నర్సింహారెడ్డి, గోపాల్, మొహియొద్దీన్, సుదీర్‌భండారి, గౌరీ, తహసీల్దార్ స్వామితో పాటు తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలు వద్దు

జహీరాబాద్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు వెళ్లినందున వారి స్థానంలో తమకు అదనపు బాధ్యతలు వద్దని రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. శనివారం మొగుడంపల్లి ఎంపీడీఓకు ఈ మేరకు వారు వినతి పత్రం ఇచ్చారు. ఇప్పటికే పని భారం అధికంగా ఉందని, ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు.

వర్షం నీరు నిల్వకుండా చర్యలు తీసుకోండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో రోడ్లపై వర్షపునీరు నిలవకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పుష్ప కోరారు. శనివారం వాసవినగర్ కాలనీలో ముఖాముఖి నిర్వహించి కాలనీ వాసులతో మాట్లాడారు. అనంతరం మల్లికార్జుననగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తన దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వర్గా పరిష్కరించేందుకు తెలిపారు.